# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల/అధికారుల యూనియన్ల/అసోసియేషన్ల సంయుక్త వేదిక, ఆంధ్రప్రదేశ్ (జాయింట్ ఫోరం)

## డిజిన్వెస్ట్‌మెంట్‌కి వ్యతిరేకంగా 22-7-2009న నిరసన ప్రదర్శనలు నిర్వహించండి ప్రధానమంత్రికి టెలిగ్రాంలు పంపించండి!

**సర్క్యులర్ తేది 15-7-2009**

కామ్రేడ్స్,

4.6.2009న పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, 2.7.2009న పార్లమెంటుకి సమర్పించిన ఆర్థిక సర్వే, 6.7.2009న పార్లమెంటుకి సమర్పించిన బడ్జెటు- ఈ విధాన ప్రకటలన్నింటా ప్రభుత్వరంగ సంస్థలలో డిజిన్వెస్టుమెంటు (వాటాల అమ్మకం) కార్యక్రమం అమలు చేస్తామని యుపిఏ-2 ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం బిఎస్ఎన్ఎల్, బిహెచ్ఇఎల్, కోల్ ఇండియా, విశాఖ ఉక్కు తదితర 40 ప్రభుత్వరంగ సంస్థలతో ఒక జాబితాని తయారుచేసింది. గతంలోలాగా వామపక్షాల మద్దతుపై ఆధారపడాల్సిన అవసరం ఇప్పుడు లేనందున ఈ డిజిన్వెస్టుమెంటు కార్యక్రమం విషయంలో ముందుకు పోవాలని యుపిఏ-2 ప్రభుత్వం తలపెట్టింది. అయినప్పటికి బడ్జెటు ప్రసంగంలో డిజిన్వెస్టుమెంటు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించినప్పటికి ఏయే సంస్థలలో ఏ మేరకు అమలు చేసేదీ వివరాలు ప్రకటించలేదు. డిజిన్వెస్టుమెంటు పట్ల కార్మికవర్గంలో, ప్రజలలో గల వ్యతిరేకతని దృష్టిలో వుంచుకుని కొంత జాగ్రత్తగా ముందుకు పోవాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్ణయించటమే దీనికి కారణం.

కానీ ఈ మాత్రం జాప్యాన్ని కూడా ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అతి చౌకగా కాజేసి గాలివాటు లాభాలు పొందాలని ఉవ్విళ్ళూరుతున్న స్వదేశీ-విదేశీ బడా పెట్టుబడిదారులు తట్టుకోలేకపోతున్నారు. అతి త్వరగా, సాధ్యమైనంత ఎక్కువగా ఈ కార్యక్రమాన్ని అమలుచేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారు. ఇందుకు విరుద్ధంగా, ఈ డిజిన్వెస్టుమెంటు కార్యక్రమాన్ని పూర్తిగా ఆపివేయాలని కార్మికవర్గం, ప్రత్యేకించి ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం వుంది. ఇది జరగకుంటే ఎటువంటి సంకోచమూ లేకుండా డిజిన్వెస్టుమెంటు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉధృతంగా అమలుచేసి ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు దారితీసే ప్రమాదం వుంది.

కాబట్టి ఈ డిజిన్వెస్టుమెంటుకు వ్యతిరేకంగా 22.7.2009న నిరసన ప్రదర్శనలు నిర్వహించి ప్రధానమంత్రికి టెలిగ్రాములు పంపించాలని అనేక ప్రభుత్వరంగ సంస్థల యూనియన్లతో ఏర్పడిన 'కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్' (సిపిఎస్‌టియు) పిలుపునిచ్చింది. బిఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగులు, అధికారులు సమైక్యంగా ఈ పిలుపును అమలుచేయాలని 9.7.2009న ఢిల్లీలో కా॥ ప్రహ్లాద్‌రాయ్ (జనరల్ సెక్రటరీ, ఏఐబిఎస్ఎన్ఎల్ఇఏ) అధ్యక్షతన జరిగిన 'బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల/అధికారుల యూనియన్ల/అసోసియేషన్ల సంయుక్త వేదిక' (జాయింట్ ఫోరం) సమావేశం నిర్ణయించింది. ఆల్ ఇండియా జాయింట్ ఫోరం ఇచ్చిన ఈ పిలుపును ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లో జయప్రదంగా అమలుచేయాలని 13.7.2009న కా॥ పి. పద్మనాభరావు (సర్కిల్ సెక్రటరీ, ఎస్ఎన్ఇఏ) అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ సర్కిల్ జాయింట్ ఫోరం నిర్ణయించింది.

కాబట్టి 22.7.2009న అన్ని జిల్లాలలో జి.ఎం. ఆఫీసుల వద్ద, ఇతర ముఖ్యకేంద్రాలలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు, అధికారులు అందరినీ సమీకరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. 22.7.2009న ప్రధానమంత్రికి ఈ క్రింది టెలిగ్రాం పంపించాలని ఉద్యోగుల/అధికారుల యూనియన్ల అసోసియేషన్ల జిల్లా మరియు బ్రాంచి సెక్రటరీలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

To
Sri Manmohan Singh
Prime Minister of India, New Delhi

Drop the proposed disinvestment of public sector undertakings.

Branch Secretary
__________ Branch
__________ (Name of the Union)

ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలని ఉద్యోగుల, అధికారుల యూనియన్ల/అసోసియేషన్ల జిల్లా/బ్రాంచి కార్యదర్శులందరికి ఆంధ్రప్రదేశ్ సర్కిల్ జాయింట్ ఫోరం తరపున విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో

(జె. సంపత్‌రావు)
కన్వీనర్, జాయింట్ ఫోరం

# డిజిన్వెస్టుమెంటును వ్యతిరేకించండి!
# 22.7.2009న నిరసన ప్రదర్శనలలో పాల్గొనండి!!

**- జాయింట్ ఫోరం**

బిఎస్ఎన్ఎల్‌తో సహా 40 ప్రభుత్వరంగ సంస్థలలో డిజిన్వెస్టుమెంటు (వాటాల అమ్మకం) అమలుచేయాలని యుపిఏ-2 ప్రభుత్వం తలపెట్టింది. బడ్జెట్‌పై అందరి దృష్టి ఉంటుంది కాబట్టి ప్రభుత్వం దీనిపై అందులో స్వల్పంగానే చెప్పింది. ప్రభుత్వరంగ సంస్థలను అతి తొందరగా అతి చౌకగా కాజేసి గాలివాటు లాభాలు పొందాలని ఉవ్విళ్ళూరుతున్న స్వదేశీ-విదేశీ బడా పెట్టుబడిదారులు దీనిని సహించలేక, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ ఒత్తిడికి లొంగిన ప్రభుత్వం, డిజిన్వెస్టుమెంటును అమలుచేస్తామని రాష్ట్రపతి ప్రసంగంలోనే చెప్పామని, కాబట్టి దిగులుపడవద్దని వీరికి హామీ ఇచ్చింది.

డిజిన్వెస్టుమెంటు వలన లభించే నిధులతో జీతాలు బాగా పెంచుతారని సంస్థని అభివృద్ధి చేస్తారని భ్రమలు సృష్టించి ఉద్యోగులలో వ్యతిరేకతను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాస్తవంగా ఇది జరగదు. డిజిన్వెస్టుమెంటు వలన వచ్చే సొమ్ములో ఒక్క పైసా కూడా బిఎస్ఎన్ఎల్‌కు దక్కదు. అది అంతా 'నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్'లో జమచేసి, దానిని షేర్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి, దానిపై వచ్చే లాభాన్ని ప్రభుత్వ ఖాతాకి జమచేస్తారు. ఈ విధంగా వచ్చే లాభంతో దేశాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం నమ్మ బలుకుతున్నది.

ఈ డొంకతిరుగుడు వ్యవహారంతో పని లేదని, ప్రభుత్వరంగ సంస్థలన్నింటి వద్ద కలిపి, నిల్వ మరియు మిగులు నిధులు 2006-07 సంవత్సరంలో రూ. 4,16,601 కోట్లు ఉండగా 2007-08 సంవత్సరంలో 16.56 శాతం పెరిగి రూ. 4,85,577 కోట్లు అయ్యాయని, ఈ నిధులలో కొంత భాగాన్ని ప్రభుత్వరంగ సంస్థల అభివృద్ధికి, మరికొంత భాగాన్ని 'కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ' మార్గం ద్వారా సమాజ అభివృద్ధికి వినియో గించాలని, డిజిన్వెస్ట్‌మెంట్ అవసరం లేదని, ప్రభుత్వరంగ సంస్థల యూనియన్ల సమన్వయ కమిటీ అయిన సిపిఎస్‌టియు (కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇంత సమంజసమయిన ప్రతిపాదనను ఆమోదించకుండా, ప్రభుత్వరంగ సంస్థలను ఈ భారీ నిధులతో సహా దశలవారీగా డిజిన్వెస్టుమెంటు అమలుచేసి అతి చౌకగా ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. బిఎస్ఎన్ఎల్ విలువ రూ. 4 లక్షల కోట్లని మొదట అన్నారు. కానీ లక్షన్నర నుండి రెండు లక్షల కోట్లే ఉంటుందని ఇప్పుడంటున్నారు. విఎస్ఎన్ఎల్‌ను కూడా ఇదేవిధంగా దాని వద్ద వున్న మిగులు నిధులతో సహా అతి తక్కువ రేటుకు ఆనాటి బిజెపి ప్రభుత్వం టాటాలకు అప్పగించింది.

దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అమ్మాల్సిన అవసరం లేదు. స్విస్ బ్యాంకులలో సంపన్నవర్గాలు దాచుకున్న నల్లధనాన్ని స్వాధీనం చేసుకుని, వారికి అనుచితంగా సంవత్సరానికి రూ. 4 లక్షల కోట్లకు పైగా ఇస్తున్న పన్ను మినహాయింపులను రద్దు చేస్తే దేశాభివృద్ధికి కావాల్సినన్ని నిధులు లభిస్తాయి. ఇది చేయకుండా ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అతి చౌకగా అదే సంపన్నవర్గాలకు అప్పగించటం జాతీయ సంపదను కొల్లగొట్టే విద్రోహకర చర్య తప్ప మరొకటి కాదు. ఇంతేగాక ఈ ప్రైవేటీకరణ విధానం వలన ఉద్యోగభద్రతకు, పెన్షన్‌కు ముప్పు వాటిల్లుతుంది. ప్రభుత్వరంగ సంస్థలు లేకుంటే అన్ని రంగాలలో ధరలు మరింత పెరుగుతాయి. ఆర్థిక స్వావలంబన దెబ్బ తింటుంది. ప్రజల కష్టాలు పెరుగుతాయి.

కాబట్టి ఈ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక డిజిన్వెస్టుమెంటును ప్రతిఘటించా లని, 22.7.2009న నిరసన ప్రదర్శనలు జరిపి ప్రధానమంత్రికి టెలిగ్రాంలు పంపించాలని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులందరికి సిపిఎస్‌టియు పిలుపు నిచ్చింది. బిఎస్ఎన్ఎల్‌లో ఈ పిలుపును జయప్రదంగా అమలుచేయాలని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల యూనియన్ల, అసోసియేషన్ల సమైక్య వేదిక (జాయింట్ ఫోరం) విజ్ఞప్తి చేసింది.

కాబట్టి 22.7.2009న ............................................ వద్ద భోజన విరామ సమయంలో జరుగు నిరసన ప్రదర్శనలో అధికారులు, ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

*అభినందనలతో*

**బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల యూనియన్ల, అసోసియేషన్ల సంయుక్త వేదిక**
**(జాయింట్ ఫోరం)**
**................................ జిల్లా**

# డిజిన్వెస్టుమెంటును వ్యతిరేకించండి!
# 22.7.2009న నిరసన ప్రదర్శనలలో పాల్గొనండి!!

**- జాయింట్ ఫోరం**

బిఎస్ఎన్ఎల్‌తో సహా 40 ప్రభుత్వరంగ సంస్థలలో డిజిన్వెస్టుమెంటు (వాటాల అమ్మకం) అమలుచేయాలని యుపిఏ-2 ప్రభుత్వం తలపెట్టింది. బడ్జెట్‌పై అందరి దృష్టి ఉంటుంది కాబట్టి ప్రభుత్వం దీనిపై అందులో స్వల్పంగానే చెప్పింది. ప్రభుత్వరంగ సంస్థలను అతి తొందరగా అతి చౌకగా కాజేసి గాలివాటు లాభాలు పొందాలని ఉవ్విళ్ళూరుతున్న స్వదేశీ-విదేశీ బడా పెట్టుబడిదారులు దీనిని సహించలేక, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ ఒత్తిడికి లొంగిన ప్రభుత్వం, డిజిన్వెస్టుమెంటును అమలుచేస్తామని రాష్ట్రపతి ప్రసంగంలోనే చెప్పామని, కాబట్టి దిగులుపడవద్దని వీరికి హామీ ఇచ్చింది.

డిజిన్వెస్టుమెంటు వలన లభించే నిధులతో జీతాలు బాగా పెంచుతారని సంస్థని అభివృద్ధి చేస్తారని భ్రమలు సృష్టించి ఉద్యోగులలో వ్యతిరేకతను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాస్తవంగా ఇది జరగదు. డిజిన్వెస్టుమెంటు వలన వచ్చే సొమ్ములో ఒక్క పైసా కూడా బిఎస్ఎన్ఎల్‌కు దక్కదు. అది అంతా 'నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్'లో జమచేసి, దానిని షేర్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి, దానిపై వచ్చే లాభాన్ని ప్రభుత్వ ఖాతాకి జమచేస్తారు. ఈ విధంగా వచ్చే లాభంతో దేశాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం నమ్మ బలుకుతున్నది.

ఈ డొంకతిరుగుడు వ్యవహారంతో పని లేదని, ప్రభుత్వరంగ సంస్థలన్నింటి వద్ద కలిపి, నిల్వ మరియు మిగులు నిధులు 2006-07 సంవత్సరంలో రూ. 4,16,601 కోట్లు ఉండగా 2007-08 సంవత్సరంలో 16.56 శాతం పెరిగి రూ. 4,85,577 కోట్లు అయ్యాయని, ఈ నిధులలో కొంత భాగాన్ని ప్రభుత్వరంగ సంస్థల అభివృద్ధికి, మరికొంత భాగాన్ని 'కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ' మార్గం ద్వారా సమాజ అభివృద్ధికి వినియో గించాలని, డిజిన్వెస్ట్‌మెంట్ అవసరం లేదని, ప్రభుత్వరంగ సంస్థల యూనియన్ల సమన్వయ కమిటీ అయిన సిపిఎస్‌టియు (కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇంత సమంజసమయిన ప్రతిపాదనను ఆమోదించకుండా, ప్రభుత్వరంగ సంస్థలను ఈ భారీ నిధులతో సహా దశలవారీగా డిజిన్వెస్టుమెంటు అమలుచేసి అతి చౌకగా ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. బిఎస్ఎన్ఎల్ విలువ రూ. 4 లక్షల కోట్లని మొదట అన్నారు. కానీ లక్షన్నర నుండి రెండు లక్షల కోట్లే ఉంటుందని ఇప్పుడంటున్నారు. విఎస్ఎన్ఎల్‌ను కూడా ఇదేవిధంగా దాని వద్ద వున్న మిగులు నిధులతో సహా అతి తక్కువ రేటుకు ఆనాటి బిజెపి ప్రభుత్వం టాటాలకు అప్పగించింది.

దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అమ్మాల్సిన అవసరం లేదు. స్విస్ బ్యాంకులలో సంపన్నవర్గాలు దాచుకున్న నల్లధనాన్ని స్వాధీనం చేసుకుని, వారికి అనుచితంగా సంవత్సరానికి రూ. 4 లక్షల కోట్లకు పైగా ఇస్తున్న పన్ను మినహాయింపులను రద్దు చేస్తే దేశాభివృద్ధికి కావాల్సినన్ని నిధులు లభిస్తాయి. ఇది చేయకుండా ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అతి చౌకగా అదే సంపన్నవర్గాలకు అప్పగించటం జాతీయ సంపదను కొల్లగొట్టే విద్రోహకర చర్య తప్ప మరొకటి కాదు. ఇంతేగాక ఈ ప్రైవేటీకరణ విధానం వలన ఉద్యోగభద్రతకు, పెన్షన్‌కు ముప్పు వాటిల్లుతుంది. ప్రభుత్వరంగ సంస్థలు లేకుంటే అన్ని రంగాలలో ధరలు మరింత పెరుగుతాయి. ఆర్థిక స్వావలంబన దెబ్బ తింటుంది. ప్రజల కష్టాలు పెరుగుతాయి.

కాబట్టి ఈ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక డిజిన్వెస్టుమెంటును ప్రతిఘటించా లని, 22.7.2009న నిరసన ప్రదర్శనలు జరిపి ప్రధానమంత్రికి టెలిగ్రాంలు పంపించాలని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులందరికి సిపిఎస్‌టియు పిలుపు నిచ్చింది. బిఎస్ఎన్ఎల్‌లో ఈ పిలుపును జయప్రదంగా అమలుచేయాలని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల యూనియన్ల, అసోసియేషన్ల సమైక్య వేదిక (జాయింట్ ఫోరం) విజ్ఞప్తి చేసింది.

కాబట్టి 22.7.2009న ........................................... వద్ద భోజన విరామ సమయంలో జరుగు నిరసన ప్రదర్శనలో అధికారులు, ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

అభినందనలతో

**బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల యూనియన్ల, అసోసియేషన్ల సంయుక్త వేదిక (జాయింట్ ఫోరం)**

**................................ జిల్లా**